

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

**అమీన్ పూర్, డిసెంబర్1, (సిరిన్యూస్)** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా జూలిపించారు, కిష్టారెడ్డిపేటలోని సర్వేనెంబర్ 164, అమీన్ పూర్ సర్వే నంబర్ 673, మరియు సుల్తాన్ పూర్ 457/2 భూదాన్ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 3 అక్రమ నిర్మాణాలను సోమవారం తహసిల్దార్ వెంకటేశం ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు, ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, అక్రమ నిర్మాణాలను ఎక్కడ చేపట్టిన, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అక్రమార్కులు కబ్జాలకు పాడుపడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో రెవెన్యూ సిబ్బంది కొరత వల్ల క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేకపోవడం వల్ల అక్రమార్కులు ఎక్కువగా రెచ్చిపోతున్నారని జిల్లా స్థాయి అధికారుల స్పందించి సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.



## మసనపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బంటు సత్యనారాయణ నామినేషన్

- **మంగళ హారతీలతో భారీ ర్యాలీతో వచ్చిన బంటు సత్యనారాయణ**

**అందోల్ డిసెంబర్ 1 (సిరిన్యూస్)** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అందోల్ మండలంలోని మసనపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బంటు సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పోస్టుతో పాటు గ్రామంలోని వార్డు సభ్య స్థానాలకు పోటి చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో శంకర్ గౌడ్ , కిషన్ ,మోహన్ , కుమార్ , శివ చందర్ , పద్మమ్మ సహా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కిచ్చనపల్లి సర్పంచ్ అభ్యర్థిగా కాసాల యాదగౌడ్ నామినేషన్

**అందోల్ డిసెంబర్ 1 (సిరిన్యూస్)** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అందోల్ మండలంలోని కిచ్చనపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా కాసాల యాదగౌడ్ బైక్ ర్యాలీలతో నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పోస్టుతో పాటు గ్రామంలోని వార్డు సభ్య స్థానాలకు పోటి చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు డాకూరి పోచమ్మ , సారా రవి, కాసాల భాగ్య, నరాల దుర్గయ్య , ఇటిక్యాల కావేరి, నరాల కమల్ దాస్ , నరేందర్, పొట్టి పల్లి సంతోష్ కుమార్ వార్డ్ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు , వారితోపాటు సహా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







## డాకూర్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రభు గారి వసంత్ రెడ్డి నామినేషన్ దాఖలు

- **మంజు జైపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో ముందుకు వెళ్తాను**
- **కెసిఆర్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తా**

అందోల్ డిసెంబర్ 1 (సిరిన్యూస్) సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అందోల్ మండలంలోని డాకూర్ గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా ప్రభు గారి వసంత్ రెడ్డి (లడ్డు)నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పోస్టుతో పాటు గ్రామంలోని వార్డు సభ్య స్థానాలకు పోటి చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.